ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ 04-09-2025 సమయం 1310 గంటలు

ముఖ్యాంశాలు

1. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కామారెడ్డి జిల్లాలో వరద ప్రభావిత ప్రాంతాల పర్యటనకు బయల్దేరి వెళ్ళారు.

2. సంక్షేమ అభివృద్ధి పథకాలతో పాటు , గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను కొనసాగిస్తున్నామని మంత్రి దామోదర రాజనర్సింహ చెప్పారు.

3. వస్తు సేవా పన్నుల హేతుబద్ధీకరణ వల్ల రాష్ట్రాలు కోల్పోయిన ఆదాయాన్ని కేంద్ర ప్రభుత్వం భర్తీ చేయాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు.

4. రాష్ట్ర వ్యాప్తంగా గణేష్ విగ్రహ నిమజ్జనం కొనసాగుతోంది. హైదరాబాద్ లో ఎల్లుండి శోభాయాత్ర నిర్వహిస్తారు.

సిఎమ్ – కామారెడ్డి

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కామారెడ్డి జిల్లాలో పర్యటన కోసం కొద్దిసేపటి క్రితం హైదరాబాద్ లోని బేగంపేట విమానాశ్రయం నుంచి బయల్దేరారు. ఆయన ఆ జిల్లాలో వరద ప్రభావిత ప్రాంతాలను సందర్శిస్తారు. లింగంపేటలో దెబ్బతిన్న రహదారుల శాఖ వంతెనను , బుడిగడ గ్రామంలో దెబ్బతిన్న పంట పొలాలను పరిశీలిస్తారు. కామారెడ్డిలో ఏర్పాటైన ఫొటో ఎగ్జిబిషన్ ను తిలకించి, వరద నష్టాలపై అధికారులతో సమీక్షిస్తారు. రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, శాసనసభ్యుడు మదన్ మోహన్ రావు - ముఖ్యమంత్రి వెంట వున్నారు.

ఎస్.డి.పి

ఆసుపత్రి – సంగారెడ్డి

సంక్షేమ అభివృద్ధి పథకాలతో పాటు గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను కొనసాగిస్తున్నామని వైద్య , ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ చెప్పారు. సంగారెడ్డిలో 500 పడకల ఆసుపత్రి నూతన భవనాన్ని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఈ ఉదయం ప్రారంభించారు. సంగారెడ్డి నియోజకవర్గంలో కళ్యాణ లక్ష్మి చెక్కులు , కొత్త రేషన్ కార్డులు పంపిణీ చేశారు. సంగారెడ్డి చౌరస్తాలో ఏర్పాటైన ఆటోమేటిక్ ట్రాఫిక్ సిగ్నల్ వ్యవస్థను ఆయన ప్రారంభించారు. మెదక్ ఎంపి రఘునందన్ రావు , ఎమ్.ఎల్.ఏలు సంజీవరావు , చింతా ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

పిటిసి సంగారెడ్డి

దామోదర

ప్రభుత్వ ఆస్పత్రుల్లోని అత్యవసర వైద్య పరికరాలకు వెంటనే మరమ్మతుల చేపట్టాలని,ఎనిమిదేళ్లు దాటిన వాటిని తొలగించాలని ఆ శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆరోగ్య పనితీరుపై ఆయన నిన్న సమీక్షించారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో మౌలిక వసతులపై చర్చించారు.

డెస్క్

జీఎస్టీ-భట్టి

వస్తు సేవా పన్నుల స్లాబ్ ల విషయంలో హేతుబద్ధీకరణ హర్షణీయమని , అయితే అందువల్ల తెలంగాణతో పాటు ఇతర రాష్ట్రాలు కోల్పోయే ఆదాయ నష్టాన్ని కేంద్ర ప్రభుత్వం భర్తీ చేయాలని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. రాష్ట్ర ఆదాయంలో సగం అప్పుల వడ్డీలు , జీతాలు, పింఛన్లకే పోతోందని , ఈ పరిస్థితిలో ఆదాయం తగ్గుదల మౌలిక వసతుల కల్పన, అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలపై ప్రభావం చూపుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. గత ఆర్థిక సంవత్సరం ఆదాయం ప్రాతిపదికగా ఏటా 14 శాతం ఆదాయ వృద్ధి ఉండేలా రక్షణ కల్పించాలని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.

డెస్క్

కిషన్ రెడ్డి – జి.ఎస్.టి

ప్రజల మెరుగైన జీవనానికి , సులభతర వ్యాపారానికి జి.ఎస్.టి. సంస్కరణలు ఎంతగానో ఉపకరిస్తాయని కేంద్రమంత్రి జి.కిషన్ రెడ్డి అన్నారు. దీనివల్ల నిత్యావసర వస్తువులపై పన్నులు గణనీయంగా తగ్గుతాయని తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్రమోది స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా ఢిల్లీలోని ఎర్ర కోట నుంచి చేసిన ప్రసంగంలో ఇచ్చిన హామీ మేరకు జి.ఎస్.టి.లో సవరణ నిర్ణయం తీసుకున్నారని ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.

పి.ఎన్.

**సీఎం...వీఆర్వోలు**

కొత్తగా నియమితులైన అయిదు వేల మంది వీఆరో ఓలకు హైదరాబాద్ హైటెక్ సిటీలో రేపు జరిగే ఒక కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నియామక పత్రాలు అందచేస్తారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క , రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కార్యక్రమానికి హాజరవుతారు. నియామక పత్రాలు అందుకునే అభ్యర్థులు హైదరాబాద్ చేరేందుకు వివిధ జిల్లాల నుంచి ప్రత్యేకంగా 120 బస్సులు ఏర్పాటయ్యాయని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు చెప్పారు.

**ప్రెస్ నోట్**

ఎస్ఎల్ బీసీ

శ్రీశైలం ఎడమ గట్టు కాలువ ఎస్ఎల్ బీసీ – సొరంగం తవ్వకం పనులను పునరుద్ధరించి 2028 జనవరి నాటికి పూర్తి చేస్తామని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పారు. త్వరలో హెలీబోర్న్ సర్వే నిర్వహిస్తామని తెలిపారు.నెలకు 178 మీటర్ల మేర సొరంగం తవ్వాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు నిన్న సంబంధిత అధికారుల సమీక్ష సమావేశంలో చెప్పారు. 44 కిలోమీటర్ల నిడివి గల సొరంగంలో 35 కిలోమీటర్ల తవ్వకం పూర్తయిందని తెలిపారు.

డెస్క్

మేడారం

వచ్చే ఏడాది జరిగే మేడారం జాతర కోసం రాష్ట్ర ప్రభుత్వం 150 కోట్ల రూపాయలు కేటాయించిందని ఈసారి జాతరను గతంలో కంటే ఘనంగా నిర్వహిస్తామని రాష్ట్ర మంత్రులు కొండా సురేఖ, అనసూయ సీతక్క, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ చెప్పారు. 236.2 కోట్ల రూపాయల అంచనాలతో రూపొందించిన మాస్టర్ ప్లాన్ పై వారు నిన్న సమీక్షించారు. ఆలయ ప్రాంగణం నూతన డిజైన్ ను పరిశీలించారు. ఆదివాసీ సంస్కృతిని దృష్టిలో పెట్టుకుని మేడారం పరిసర ప్రాంతాలను తీర్చిదిద్దాలని వారు అధికారులకు సూచించారు. డిసెంబర్ నాటికి ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆదేశించారు. భారీ సంఖ్యలో హాజరయ్యే భక్తులను దృష్టిలో పెట్టుకుని భద్రతా చర్యలు తీసుకోవాలని ఆశా కార్యకర్తలు , అంగన్వాడీ టీచర్ల సేవలను వినియోగించుకోవాలని సూచించారు.

డెస్క్

ప్రధానమంత్రి కిసాన్

ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి పథకం ద్వారా వచ్చే నగదు తన పంట పెట్టుబడులకు ఉపయోగపడుతోందని రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రూరల్ మండలం పోశెట్టిపల్లి గ్రామానికి చెందిన రైతు తోట శేఖర్ హర్షం వ్యక్తం చేశారు. దీనిపై ఆయన మాట్లాడుతూ.. ఆకాశవాణిలో

బైట్

పిటిసి, రాజన్న సిరిసిల్ల జిల్లా

**నిమజ్జనం**

రాష్ట్ర వ్యాప్తంగా వినాయక విగ్రహాల నిమజ్జనం కొనసాగుతోంది. హైదరాబాద్ లో ఎల్లుండి సాయంత్రానికి నిమజ్జనం పూర్తయ్యేలా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. పోలీసు శాఖతో పాటు హైదరాబాద్ మహానగర పాలక సంస్థ- జీహెచ్ఎంసీ- గట్టి భద్రతా ఏర్పాట్లు చేస్తోంది. పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ , జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్ వీ కర్ణన్ , హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ నిన్న క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. 30 వేల మంది పోలీసులు బందోబస్తులో ఉంటారని పోలీస్ కమిషనర్ సీబీ ఆనంద్ తెలిపారు.

ఎల్లుండి ఉదయం 6 గంటలకు శోబాయాత్ర ప్రారంభమతుంది. కాగా, కేంద్రహోం మంత్రి అమిత్ షా శోభాయాత్ర,గణేశ్ నిమజ్జనోత్సవంలో పాల్గొంటారు. ఖైరతాబాత్ మహా గణపతి దర్శనం ఈ అర్ధరాత్రి వరకే , ఎల్లుండి మధ్యాహ్నం ఒంటిగంట న్నరలోపు నిమజ్జనం చేయడానికి ప్రణాళిక సిద్ధం చేసినట్లు అధికారులు తెలి పారు. వినాయక

నిమజ్జనం సందర్భంగా హైదరాబాద్ , రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల్లో ఎల్లుండి సెలవు ప్రకటించారు. అందుకు బదులు వచ్చే నెల రెండవ శని వారాన్ని పనిదినంగా పరిగణిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

**డెస్క్**

వినాయక నిమజ్జనం

నల్గొండ జిల్లాలో రేపు జరగబోయే వినాయక విగ్రహాల ప్రధాన నిమజ్జన కార్యక్రమానికి ఏర్పాట్లు పూర్తయ్యాయని కలెక్టర్ ఇలా త్రిపాఠి చెప్పారు. జిల్లాలో 7 వేలకు పైగా విగ్రహాలు ఏర్పాటు కాగా, ఇప్పటికే 2 వేల విగ్రహాలు నిమజ్జనం అయ్యాయని చెప్పారు.

పిటిసి నల్గొండ, అసిఫాబాద్

**SANGAREDDY**

హైదరాబాద్ ఐఐటి వేదికగా బ్యాంకింగ్ , ఆర్థిక రంగాల్లో సరికొత్త ఆవిష్కరణలపై ఫిన్ షీల్డ్ HACKTHON 2025 పేరుతో రెండు రోజుల సదస్సు జరిగింది. సదస్సుకు 662 ప్రతిపాదనలు అందాయి. ఈ సందర్భంగా నిర్వహించిన పోటీల్లో కేరళ లోని కొట్టాయంకు చెందిన జిజ్ఞాస కళాశాల , వజ్ర కళాశాల , అమృత విశ్వవిద్యాలయం వరుసగా మూడు బహుమతులు గెలుచుకున్నాయి.

పిటిసి, సంగారెడ్డి

**ప్రధాన మంత్రి ధనధాన్య కృషి**

రాష్ట్రంలోని అయిదు జిల్లాలు నారాయణపేట , ములుగు, కుమురం భీం ఆసిఫాబాద్ , సంగారెడ్డి, భద్రాద్రి కొత్తగూడెం లను ప్రధాన మంత్రి ధనధాన్య కృషి యోజనలో చేర్చాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చైహాన్ ను కోరారు.

డెస్క్